క్లుప్తంగా

వైద్య శిబిరం విజయవంతం



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యురాలు

తలకొండపల్లి: మండల పరిధిలోని దేవుని పడకల్‌లో బుధవారం వినతి వేద ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరాన్ని మాజీ సర్పంచ్ శ్రీశైలం ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిభిరాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. పేదలు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 150 మంది రోగులకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో శంకర్, వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులు ప్రారంభం



డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న పద్మారెడ్డి

మాడ్గుల: మాడ్గుల మండలంలోని నల్లచెరువు గ్రామంలో రూ.2 లక్షలతో చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను బుధవారం ఎంపీపీ పద్మారెడ్డి ప్రారంభించారు. దశలవారీగా గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ప్రజలందరూ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటరెడ్డి, జగన్, వెంకటేశ్, జంగయ్య, మైసయ్య, అంజయ్య, నరేందర్, ఎంపీడీఓ రాఘువులు, పంచాయితీ కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన వెంకటేశ్‌గుప్తా



జాఫర్ హుస్సేన్‌ను సన్మానించిన వెంకటేశ్‌గుప్తా

కడ్తాల్: యాకత్‌పూర్ ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మిరాజ్‌ను, డీసీసీబీ డైరెక్టర్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, షబ్ ఏ మీరాజ్ వేడుకలను పురస్కరించుకుని బుధవారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనగర్ కాలనీ హౌసింగ్ చైర్మన్ రాధాకృష్ణ, కాలనీ అధ్యక్షుడు సీఎస్ రెడ్డి, నాయకులు రామకృష్ణ, జీవన్‌రెడ్డి తదితరులు ఉన్నా రు.

ఎస్‌ఐకి సన్మానం

తలకొండపల్లి: తలకొండపల్లి ఎస్ఐ శ్రీకాంత్‌ను సన్మానించారు. ఇటీవల తలకొండపల్లి మండలానికి నూతన ఎస్‌ఐగా శ్రీకాంత్ నియమితులయ్యారు. బుధవారం మండల పరిధిలోని దేవుని పడకల్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ ఆధ్వర్యంలో ఎస్‌ఐని పోలీస్ స్టేషన్‌లో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు శంకర్, ఎంపీటీసీ రఘు, మాజీ సర్పంచ్ శంకర్, శంకర్ నాయక్, విద్యా కమిటీ చైర్మన్ లక్ష్మయ్య, యూత్ ప్రెసిడెంట్ స్వామి గౌడ్, సాయిరాం, మోత్యా నాయక్ పాల్గొన్నారు.

నాపై చేసినవి తప్పుడు ఫిర్యాదులే

- రాజకీయంగా ఎదుర్కోలేకే ఆరోపణలు
- బాటసింగారం సహకార సంఘం చైర్మన్ విఠల్‌రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్: తాను, తన కుటుంబ సభ్యులు ప్రభుత్వ భూమిని ఆక్రమించామంటూ కొంతమంది చేసిన ఆరోపణలు, ఫిర్యాదుల్లో ఎలాంటి వాస్తవం లేదని బాటసింగారం సహకార సంఘం చైర్మన్ లెక్కల విఠల్ రెడ్డి అన్నారు. గౌరెల్లిలో తాను కొనుగోలు చేసిన సర్వేనంబర్ 195లోని 5.16 ఎకరాల భూమి పట్టా భూమిగా పేర్కొనడంతో పాటు మూడు వారాల్లో పట్టా పాసుపుస్తకాలు జారీ చేయాలంటూ తాజాగా హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల కాపీని బుధవారం అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ రవీందర్ దత్‌కు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. డాక్యుమెంట్ నం.5877/1990 ద్వారా పైన భూమిని కొనుగోలు చేసి, సాగు చేసుకుంటున్నానని తెలిపారు. ఈ భూమికి సంబంధించి కాస్రా, చెస్సాల పహాణీల్లో కూడా పట్టా భూమిగా పేర్కొన్నారని తెలిపారు. వీటి ఆధారంగానే 31–12– 1991 రోజున అప్పటి హయతనగర్ డిప్యూటీ కలెక్టర్ తనకు ప్రొసీడింగ్, టైటిల్ డీడ్, పాస్ బుక్ జారీ చేశారని చెప్పారు. రాజకీయంగా తనను ఎదుర్కొనే సత్తా లేక కొంత మంది ఇలాంటి దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

సమస్యల ‘సంత’



రోడ్లపైనే కూరగాయలు విక్రయిస్తున్న వ్యాపారస్తులు

రైతులు వ్యవసాయ ఉత్పత్తులు, ఫలసాయాన్ని విక్రయించేందుకు తలకొండపల్లి సంతకు వస్తుంటారు. అలాగే ఆయా గ్రామాల చిరువ్యాపారులు, వినియోగదారులు ఈ సంతకే వస్తారు. అయితే ఇక్కడ కనీస వసతులు లేవు. రోడ్లపైనే క్రయవిక్రయాలు జరుపుతున్నారు. వ్యాపారులకు శాశ్వత షెడ్లు, మంచినీటి సదుపాయం, మరుగుదొడ్లు లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. పార్కింగ్ సౌకర్యం లేక ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. సౌకర్యాల లేమితో సంతకు వచ్చిన వ్యాపారులు, వినియోగదారులు చింతతో వెనుతిరుగుతున్నారు.

రోడ్లపైనే క్రయవిక్రయాలు
- షెడ్లు, మరుగుదొడ్లు, మంచినీటి సదుపాయం లేక ఇక్కట్లు
- పార్కింగ్ వసతి లేక ట్రాఫిక్ కష్టాలు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

తలకొండపల్లి: గ్రామీణ ప్రాంతాల్లో వారంతపు సంతలకు కనీస వసతులు కరువయ్యాయి. ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ వ్యాపారులు కూరగాయలు విక్రయిస్తున్నారు. విక్రయదారులు, వినియోగదారులకు కనీస సౌకర్యాలు కరువయ్యాయి. సంతలను ప్రోత్సహించాల్సిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. స్వయం ఉపాధి పథకాల ద్వారా సంతలను అభివృద్ధి చేయాల్సి ఉంది. ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు వారంతపు సంతల అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. రైతులే కూరగాయలు, తృణధాన్యాలను నేరుగా సంతలోనే విక్రయాలు జరుపుతున్నారు. తక్కువ ధరకే తాజా ఆకుకూరలు, కూరగాయలు దొరకడంతో వినియోగదారులు కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని చుక్కాపూర్‌లో ప్రతి సోమవారం సంత నిర్వహిస్తున్నారు. ఇక్కడ నాణ్యమైన కూరగాయలతో పాటు చేపలు, రొయ్యలు, మాంసం, పప్పులు, అలంకరణ సమాగ్రి, పండ్లు విక్రయిస్తున్నారు. ఇప్పటివరకు వీరికి ప్రత్యేక షెడ్లు నిర్మించలేదు. తాగునీరు, మరుగుదొడ్లు లేక ఆరుబయటనే కాలకృత్యాలు తీర్చుకుంటున్నారు. సంతకు స్థలాన్ని కేటాయించి షెడ్లను ఏర్పాటు చేయాలని, మరుగుదొడ్లను నిర్మించి తాగునీటి సదుపాయం కల్పించాలని వ్యాపారస్తులు కోరుతున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి



ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ రోడ్లపైనే కూరగాయలు విక్రయిస్తున్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా స్థలాన్ని కేటాయించి షెడ్లు నిర్మించాలి. వ్యాపారస్థులను ఆదుకోవాలి.

– యాదయ్య, మాజీ ఎంపీటీసీ, చుక్కాపూర్

అధికారుల దృష్టికి తీసుకెళ్లాం



వారంతపు సంతలో సమస్యలున్నాయని సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లాం. అధికారులకు అనేకసార్లు వినతిపత్రాలిచ్చినా కనీస సదుపాయాలు కల్పించలేదు. ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించాలి.

–దాసరి కిష్టమ్మ, మాజీ సర్పంచ్, చుక్కాపూర్

షెడ్లు నిర్మించాలి



వ్యాపారస్తులకు షెడ్లు నిర్మించాలి. షెడ్లు లేకపోవడంతో రోడ్లపైనే క్రయవిక్రయాలు జరుపుతున్నారు. ఇరకు రోడ్లపై ఎదురెదురుగా వాహనాలు వచ్చినపుడు తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. చిరు వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలి.

–లక్ష్మమ్మ, వ్యాపారి, చుక్కాపూర్

ప్రజా సంక్షేమానికి పెద్దపీట

- సమస్యలపై దృష్టి పెట్టండి
- పార్కుల స్థలాలను కాపాడండి
- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న రంగారెడ్డి తదితరులు

తుర్కయంజాల్: ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. బుధవారం మున్సిపాలిటీలోని 7, 8, 9, 10, 20 వార్డుల్లో రూ.3.18 కోట్లతో చేపడుతున్న సీసీ రోడ్లు, అంతర్గత డ్రైనేజీ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ప్రముఖ్ టౌన్‌షిప్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు తప్పనిసరిగా అన్ని కాలనీల్లో పారిశుద్ధ్య పనులను చేపట్టాలని, పార్కులను గుర్తించి, వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పార్కు స్థలాల్లో ఎవరైనా అక్రమంగా నిర్మాణాలు చేపడితే కూల్చివేయాలని పేర్కొన్నారు. పలు కాలనీల్లో నీటి సరఫరాపై ఫిర్యాదులు వస్తున్నాయని, అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ హరిత, కౌన్సిలర్లు మాధవి, ఉదయశ్రీ, రేవల్లి హరిత, అనురాధ, అనిత, కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్‌తో పాటు పలువురు అధికారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

‘బీఆర్ఎస్’ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ

బీఆర్ఎస్ పార్టీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ అని, కాంగ్రెస్ పార్టీ ప్రజల అందరి పార్టీ అని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం తొర్రూర్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన యువజన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై.. మాట్లాడారు. కార్యకర్తల కృషితోనే తన గెలుపు సాధ్యమైందని, కష్ట కాలంలో పార్టీ కొరకు పనిచేసిన ప్రతి కార్యకర్తకు తగిన న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి 50 వేల ఓట్లు మెజార్టీ వచ్చేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామిని నిలబెట్టుకుంటామని, ఇప్పటికే రెండు హామీలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో బీజేపీ శ్రీరాముడి మీద వారికి మాత్రమే హక్కు ఉన్నట్లుగా ప్రవర్తిస్తున్నారని, శ్రీరాముడి అందరికి దేవుడేనని రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేనారెడ్డి అన్నారు. దేశానికి రాహుల్‌గాంధీ ప్రధాని కావడం ఖాయం అని, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డి, నాయకులు కొత్తకుర్మ యశ్వంత్, అర్జున్ పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులతో అధ్యాపకులు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. స్వపరిపాలన దినోత్సవంలో డీఈఓగా శిరీష, ఏటీడీఓగా ప్రీతి, ప్రధానోపాధ్యాయురాలిగా శివాని వ్యవహరించారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామచంద్రయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్క సుమన్‌పై ఫిర్యాదు

తలకొండపల్లి: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్‌పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత రఘురాములు మాట్లాడుతూ రాష్ట్రంలో సుభిక్ష పాలన అందిస్తున్న సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సుమ న్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాం, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నేత డేవిడ్, ఎంపీటీసీ రమేశ్, మాజీ సర్పంచ్ రమేశ్‌యాదవ్, సీనియర్ నాయకులు దామోదర్, వెంకట య్య, రామచంద్రయ్య పాల్గొన్నారు.

బాల్క సుమన్‌ను అరెస్ట్ చేయాలి

ఇబ్రహీంపట్నం రూరల్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అసభ్య పదజాలంతో దూషించడం తగదని తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. బుధవారం ఆదిబట్ల పోలీస్ స్టేషన్‌లో బాల్క సుమన్‌పై ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సమన్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు పాండురంగారెడ్డి, యాదయ్య, బాలరాజ్, సొప్పరి యాదయ్య, రంజిత్‌కుమార్, మోహన్‌రెడ్డి, భాస్కర్, నారాయణరెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ పాల్గొన్నారు.

పంటల పరిశీలన

ఆమనగల్లు: ఆమనగల్లు మండల పరిధిలోని రాంనుంతల, విఠాయిపల్లి గ్రామాల్లో బుధవారం రైతులు సాగుచేసిన యాసంగి పంటలను మండల వ్యవసాయాధికారి అరుణకుమారి పరిశీలించారు. విఠాయిపల్లి గ్రామంలో వరి, జొన్న, వేరుశనగ పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. వరిపంటలో కొసలు తుంచి వరి నాటడం వల్ల కాండం తొలుచుపురుగు గుడ్లు పెట్టడం నివారించవచ్చని అరుణకుమారి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మీనాక్షి, రైతులు పార్వతమ్మ, జంగమ్మ, లక్ష్మీ, యాదమ్మ తదితరులు ఉన్నారు.

ఓవర్‌లోడ్‌తో వాహనాలు నడిపితే చర్యలు

తుర్కయంజాల్: క్రషర్‌లో వాహనాలకు ఓవర్ లోడ్ చేస్తే క్రషర్ కంపెనీల యజమానులపై కూడ కేసులు నమోదు చేస్తామని ఇబ్రహీంపట్నం ప్రాంతీయ రవాణాశాఖ అధికారి రఘునందన్ గౌడ్ తెలిపారు. బుధవారం ఆయన ఆర్టీఏ కార్యాలయంలో క్రషర్ కంపెనీల నిర్వాహకులు, లారీ ఓనర్లతో సమావేశం నిర్వహించారు. నెలలో ఓవర్ లోడ్‌తో రోడ్డెక్కిన 220 వాహనాలపై కేసులు నమోదు చేశామని తెలిపారు. నిబంధనలు పాటించని వారిపై మోటారు వెహికిల్ చట్టం199(1), 199(2) ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఏబీవీపీ రాస్తారోకో

ఇబ్రహీంపట్నం: పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే చెల్లించాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో బుధవారం విద్యార్థులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు శ్రీరామ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామన్నారు. హైదరాబాద్–సాగర్ ప్రధాన రహదారిపై విద్యార్థులు బైఠాయించడంతో కొద్దిసేపు రాకపోకలకు అంతరాయం కలిగింది. ఆందోళనకారులను పోలీసులు అరెస్టు చేసి విడుదల చేశారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఆమనగల్లు: విద్యుత్ మీటర్ రీడర్స్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆమనగల్లు విద్యుత్ సబ్ డివిజన్ మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఆమనగల్లు పట్టణంలోని విద్యుత్‌శాఖ ఏడీఈ కార్యాలయం ఎదుట ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాల పరిధిలోని విద్యుత్ మీటర్ రీడర్స్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ విద్యుత్‌శాఖలో మీటర్ రీడర్స్‌గా ఇరవై ఏళ్లుగా పనిచేస్తున్నామని, ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని వాపోయారు.

25న సంత్ సేవాలాల్ జయంతి

విజయవంతం చేయాలని బంజారా కమిటీ నాయకుల పిలుపు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలో ఈ నెల 25న నిర్వహించే సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని సేవాలాల్ ఘడ్ బంజారా కమిటీ నాయకులు పత్యానాయక్, రవీందర్‌నాయక్, నేనావత్ దశరథ్‌నాయక్ కోరారు. ఆమనగల్లు పట్టణంలోని సంత్ సేవాలాల్ ఘడ్ వద్ద బుధవారం బంజారా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జయంతి వేడుకల నిర్వహణ కోసం కమిటీని నియమించారు. అనంతరం కమిటీ సభ్యులు పత్యానాయక్, రవీందర్‌నాయక్, దశరథ్‌నాయక్ మాట్లాడుతూ ఉత్సవాలను గిరిజన సంప్రదాయం ఉట్టిపడేలా నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమానికి కల్వకుర్తి, వెల్దండ, చారకొండ, ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాల గిరిజన ప్రజాప్రతినిధులు, నాయకులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో గిరిజన నాయకుడు కృష్ణనాయక్, శంకర్‌నాయక్, మల్లేశ్‌నాయక్, సురేశ్‌నాయక్, పాండు, శంకర్, నరేశ్, రాములు, పురుషోత్తం, భాస్కర్, రాజేశ్, కుమార్, సురేశ్ తదితరులు ఉన్నారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి

ఎంపీడీఓ విజయలక్ష్మి

యాచారం: గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత, తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేకాధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ విజయలక్ష్మి సూచించారు. మండల పరిధిలోని చౌదర్‌పల్లి, యాచారం గ్రామంలో బుధవారం గ్రామ పంచాయతీ సిబ్బంది ద్వారా పారిశుద్ధ్యంపై స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రత్యేకాధికారులుగా నిత్యం గ్రామాల్లోనే ఉండాలని, పారిశుద్ధ్యం పనులు క్రమం తప్పకుండా చేయించాలని సూచించారు. వేసవి ప్రారంభమవుతున్న నేపథ్యంలో మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఇబ్బందులొస్తే గ్రామాల్లో ఉన్న బోరుమోటార్లను మరమ్మతులు చేయించి ప్రజలకు నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం చౌదర్‌పల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. జాబ్ కార్డులున్న ఉపాధి కూలీలు పనులకు వచ్చేలా చూడాలని ఈజీఎస్ సిబ్బందికి సూచించారు. ఎండల తీవ్రత పెరిగితే ఉదయం, సాయంత్రం సమయాల్లోనే ఉపాధి పనులు చేయాలని సూచించారు. ఉపాధి పనులకు వెళ్లే సమయంలో తాగునీటికి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసుకోవాలని కూలీలకు సూచించారు.

ఘనంగా రమాబాయి జయంతి

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం రమాబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు శంకర్, యాదయ్య, మల్లేశ్, రమేశ్, అల్లాజీ, యాదయ్య, విజేందర్ పాల్గొన్నారు.

రమాబాయి త్యాగం మరువలేనిది

తలకొండపల్లి: రమాబాయి అంబేడ్కర్ త్యాగం మరువలేనిదని మాజీ జెడ్పీటీసీ నర్సింహ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రమాబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ రమాబాయి జీవిత చరిత్రను విద్యార్థులు తప్పనిసరిగా తెలుసుకోవాలన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేడ్కర్ ప్రతి పోరాటంలో రమాబాయి ఉన్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్, పెన్నులు నర్సింహ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలితా జ్యోతయ్య, శేఖర్, కుమార్, మల్లేశ్, గణేశ్, సురేశ్, శ్రీను, యాదయ్య, వాసు, జంగయ్య, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి సహకరించండి

కడ్తాల్: స్థానిక లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయ అభివృద్ధికి, ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆంజనేయులు కోరారు. ఆలయంలో త్వరలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు సంబంధించి బుధవారం స్థానిక ప్రజాప్రతినిధులు, నా యకులు, భక్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల ఏర్పాట్లపై చర్చించారు. అ నంతరం బ్రహ్మోత్సవాల కార్య నిర్వాహక అధ్యక్షుడిగా మాజీ సర్పంచ్ వేణుగోపాల్‌ను ఎన్నుకున్నా రు. అనంతరం వేణుగోపాల్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, నాయకులు భాస్కర్‌రెడ్డి, హన్మానాయక్, వెంకట్‌రెడ్డి, రాఘవేందర్, చందోజీ, శాయిరెడ్డి, యాదయ్యగౌడ్, రఘుపతిరెడ్డి, వెంకటేశ్, జంగారెడ్డి, రవీందర్‌రెడ్డి, వెంకటయ్యగౌడ్, మల్లేశ్‌గౌ డ్, రాములు, అశోక్‌రెడ్డి, మహేశ్‌గౌడ్, నాగార్జున, శేఖర్ పాల్గొన్నారు.

పరిశుభ్రత అందరి బాధ్యత

ఎంపీపీ కమ్లీమోత్యానాయక్

కడ్తాల్: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు, మండల పరిధిలోని గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమాన్ని అధికారులతో కలిసి ఎంపీపీ, జెడ్పీటీసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 15 వరకు గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వాహణ కార్యక్రమాలు కొనసాగుతాయని, గ్రామాల్లోని కాలనీలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల పరిసరాలు, రోడ్లు, డ్రైనేజీ, ప్రభుత్వ కార్యాలయాల్లో చెత్తచెదారం లేకుండా ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వాహణ కార్యక్రమాలు నిర్వహించబడుతాయని తెలిపారు. అదే విధంగా మండల పరిధిలోని ముద్విన్ గ్రామంలో తహసీల్దార్ ముంతాజ్ ఆధ్వర్యంలో శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ముంతాజ్, ఎంపీడీఓ రామకృష్ణ, వైస్ ఎంపీపీ ఆనంద్, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, కార్యదర్శి రాఘవేందర్, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్, లాయక్‌అలీ, చంద్రయ్య ఆయా గ్రామాల ఎంపీటీసీలు ప్రత్యేకాధికారులు ఉన్నారు.



పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ, జెడ్పీటీసీ, అధికారులు

ప్రజా సమస్యలపై దృష్టి సారించండి

ప్రత్యేకాధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీపీ కమ్లీ మోత్యానాయక్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఎంపీపీ సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలకు ప్రత్యేకాధికారులను ప్రభుత్వం నియమించడం జరిగిందని, గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, నిఖిల, శ్రావ్య , మధుసూధనాచారి ఉన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

యాలాల: గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని యాలాల గ్రామ ప్రత్యేకాధికారి, తహసీల్దార్ మునీరొద్దీన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని చావిడీ సమీపంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న వేసవిలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు. తాగునీటిని వృథా చేయరాదని సూచించారు. ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజేందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు అక్బర్‌బాబా, నాయకులు నాగయ్య, మైనోద్దీన్, శేఖర్, అహ్మద్, చిన్న, చందు, లాలప్ప, బుర్నపురి నర్సింహులు, మోయిజ్, బషీర్ ఉన్నారు.

పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరిస్తాం

మంచాల: గ్రామాల్లో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరిస్తామని ఎంపీడీఓ, (ఆరుట్ల ప్రత్యేకాధికారి) శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆరుట్ల గ్రామంలో నిర్వహించిన పారిశుద్ధ్య వారోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. ఇళ్ల మధ్య మురుగు నీరు, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో అధికారుల పరిపాలనకు ప్రజలందరూ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కావలి శ్రీనివాస్, చీరాల రమేశ్, అంగన్‌వాడీ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

యాచారం: కాంగ్రెస్ పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అవకాశం కల్పించాలని నక్కర్తమేడిపల్లి గ్రామానికి చెందిన ముచ్చర్ల సంపత్‌కుమార్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి విన్నవించారు. యాచారం మండల కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బుధవారం ఆయన నగరంలో ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేసానని వివరించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో యాచారం వైస్ ఎంపీపీ కె.శ్రీనివాస్‌రెడ్డి, మంతన్‌గౌరెల్లి ఎంపీటీసీ మాజీ సభ్యుడు అరవింద్‌నాయక్ తదితరులున్నారు.

ఆధునిక పద్ధతిలో సాగుకు మేలు

మంచాల: ఆధునిక పద్ధతిలో పంటలను సాగు చేయాలని క్రీడా కృషి విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్త విజయ్‌కుమార్ సూచించారు. బుధవారం మంచాలలో యంత్రం ద్వారా పత్తి పంటను నేలలో కలిపే యంత్రాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యంత్రం ద్వారా పత్తి కర్రలను కత్తిరించి ముక్కలుగా చేసి నేలలో కలపడంతో కుళ్లిపోయి సేంద్రియ కర్బనం పెరుగుతుందన్నారు. గంటన్నర సమయంలో ఎకరన్నర పొలంలో పంటను కత్తిరించవచ్చని తెలిపారు. రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించే విధంగా కృషి చేయాలన్నారు.

ప్రత్యేకాధికారికి సన్మానం

తలకొండపల్లి: మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామ ప్రత్యేకాధికారిగా ఏఓ రాజు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శులు బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాసురెడ్డి, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, శ్రీనాథ్, పర్వతాలు పాల్గొన్నారు.